విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఉత్సాహం చూపని నాయకులు

- నిస్తేజంగా కార్యకర్తలు
- రాజగోపాల్ రెడ్డి రాకతో ఆశించిన ఫలితాలు లేవంటున్న నాయకులు
- వేచి చూసే ధోరణిలో మండల ప్రజలు

విశాలాంధ్ర- వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో రాజకీయ చైతన్యం ఎక్కువగా కనిపించే మండలం వరికుంట పాడు. వరికుంటపాడు మండల రాజకీయ ప్రభావం మిగిలిన ఏడు మండ లాల్లో ఉంటుంది అనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ మధ్య కాలంలో జరిగిన పలు రాజకీయ కారణాలతో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అనంతర నాటకీయ పరిణామాలలో ఎందరో నాయకుల పేర్లు వినిపించినా ఎట్టకేలకు వైసీపీ అధిష్టానం మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఇన్‌చార్జి బాధితులను అప్పగించారు. సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పర్యవేక్షణలో ఉదయగిరి రాజకీయాలు ముందుకు సాగుతున్నాయి. మండలం లోని వైసిపి సీనియర్ నాయకులు కావచ్చు.. కొత్త తరం నాయకులు కావచ్చు రాజగోపాల్ రెడ్డి ఇన్‌చార్జిగా వచ్చిన తరువాత పార్టీలో ఆశించిన అంత ఉత్సాహం కనపడడం లేదని కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. ఒకవైపు టిడిపి మాత్రం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ వైద్య సేవలతో ఆర్థిక సహాయాలతో నియోజక వర్గంలో దూసుకు పోతున్నాడు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు తనకు న్న రాజకీయ అను భవంతో 8 మండ లాల్లో పార్టీ కార్యకర్త లను నాయకులను సిద్ధం చేసుకుంటూ ముందుకు సాగు తున్నారు. ఎన్నిక లు దగ్గర పడుతున్నప్పటికీ వైసీపీ క్యాడర్‌లో పూర్తి స్థాయిలో ఉత్సాహం కన బడడం లేదని మండల ప్రజలు చర్చించు కుంటున్నారు. రానున్న కొద్ది రోజుల్లో నియోజక వర్గంలో భారీ మార్పులు చేర్పులు ఉంటాయని ఇరు పార్టీల నాయకులు అంటున్నారు.

నులిపురుగుల మాత్రలు మింగి విద్యార్థులకు అస్వస్థత

విశాలాంధ్ర- నెల్లూరు: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అందజేసిన ఆల్బెండజోల్ మాత్రలు మింగిన విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని డు వివేకానంద పాఠశాలలో చోటుచేసుకుంది గురువారం మధ్యాహ్నం స్థానిక హెల్త్ సిబ్బంది వివేకానంద పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు మాత్రలు తీసుకున్న కొంతసేపటికి తలనొప్పి కళ్ళు తిరగడం , కడుపు నొప్పి, వాంతులు వంటి లక్షణాలు 15 మంది పిల్లలను కనిపించాయి. దీంతో అప్రమత్తమైన వైద్య సిబ్బంది జొన్నవాడ పీహెచ్సీ 15 మంది పిల్లలను బుచ్చిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి జొన్నవాడ పిహెచ్‌సి వైద్యులు అహ్మద్ బాబు, అర్బన్ పిహెచ్‌సి వైద్యులు మనోజ్ లు వైద్యశాలకు చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు. కొంతసేపటికి విద్యార్థులు పరిస్థితి మెరుగుపడడంతో విద్యార్థుల ఇళ్లకు పంపించారు. ఈ సందర్భంగా అర్బన్ పీహెచ్ వైద్యులు మనోజ్ మాట్లాడుతూ 12,592 మంది పిల్లలకు 11,980 మంది పిల్లలకు నులుపురుగుల మాత్రలు మింగినట్లు తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం రూరల్ పరిధిలో పదివేల 94 మందికి 9,796 మంది మింగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్ హెల్త్ సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాంకర్, బస్సు ఢీ - ఇద్దరు డ్రైవర్లు దుర్మరణం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం సమీపంలో ముంబై జాతీ య రహదారిలో గురువా రం ప్రమాదం చోటు చేసు కుంది. నెల్లూరు నుండి బుచ్చి వైపు వెళుతున్న రాజేశ్వరి ట్రావెల్ బస్సు టైరు సరిగ్గా దామర మడుగు వద్ద పేలింది. దీంతో అదు పు తప్పిన బస్సు ఎదురుగా వస్తున్న ట్యాంకర్ ను ఢీ కొట్టింది. రెండు వాహనాలు వేగంగా వస్తుండటంతో ప్రమాదం ధాటికి బస్సు, ట్యాంకర్ క్యాబిన్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న బుచ్చి పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని రెండు వాహ నాలను క్రేన్ ద్వారా వేరుచేసి డ్రైవర్ల మృతదేహాలను పోస్టుమార్టం నిమి త్తం నెల్లూరు జిజిహెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరో వైపు ఈ ప్రమాదంతో ముంబై రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచి పోయింది. సుమారు గంటపాటూ ట్రాఫిక్ నిలిచిపో వడంతో ముంబై రహదారిపై వాహనాలు బారులు తీరాయి. ప్రయాణీ కులు ఇబ్బందులు పడ్డారు. గంట తర్వాత ఎట్టకేలకు పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

తోపుడు బండి పంపిణీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: వలేటీవారిపాలెం మండలం శాఖ వరం గ్రామానికి చెందిన దేపూరి మాల కొండయ్య చిరువ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశంతో, కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మాలకొండయ్యకు తోపుడు బండిని ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మాల కొండయ్య, నాగేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలిపారు.

గోనుపల్లి పంచాయతీ వార్డు నెంబర్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ఖాళీగా వున్న పంచాయతీ వార్డు నెంబర్ లకు ఈ నెల నోటిఫికేషన్ 8 వతేది నుండి 10 వ తేదీ వరకు జరిగిన నామినేషన్ లో చివరోజైన గురువారం గోనుపల్లి పంచాయతీ 12 వ వార్డు ఎస్ టి గిలకా ఆదెమ్మ ఒక్క నామినేషన్ రావడం తో ఎలక్షన్ అధికారి వాసు ఏక గ్రీవంగా ప్రకటించారు. గ్రామ పెద్ద లుమండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచ లకోన పాలక వర్గ మాజీ చెర్మన్, నెల్లూరు రవీంద్రారెడ్డి,మండల వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి సమక్షంలో గిలకా అదేమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా 'నా భూమి నా దేశం'

విశాలాంధ్ర - కలువాయి : ఈరోజు కలువాయి మండలంలోని చినగోపవ రం, పర్ల కొండ, కేసము నేనిపల్లి, చింతలాత్మకూరు తెలుగు రాయపురం గ్రా మ పంచాయతీ లోలో మా భూమి నా దేశం.. నేల తల్లికి సమస్కారం వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, అధికారులు, పాఠశాల విద్యార్థి విద్యా ర్థులు పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి , మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షు లు, ఎంపీటీసీలు, సర్పంచులు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ ఫారెస్ట్ సిబ్బంది అగ్రికల్చర్ ఏవో ప్రతాప్ పాల్గొన్నారు.

నాలుగు వార్డులకు నాలుగు నామినేషన్లు

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ఎన్నికలకు గురువారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఏఎస్పేట ఎంపీడీవో ఎం భాస్కర్ తెలిపారు. చిరమన లో 3వ వార్డుకు ఒకటి, వేల్పుల గుంట 2,3 వార్డులకు ఒక్కొక్కటి, కాకర్లపడు లోని 10వ వార్డుకు ఒకటి చొప్పున మొత్తము నాలుగు వార్డులకు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు.

చిన్న పావని రెండవ వార్డు టిడిపి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర- లింగసముద్రం : మండల పరిధిలోని చిన్న పవని గ్రామ పంచాయతీ లో త్వరలో జరగనున్న పంచాయితీ2వ వార్డుఎన్నికల్లో టిడిపి మద్దతు తెలిపిన అభ్యర్థిగా పారా కోటేశ్వరమ్మ గురువారం ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు సోంపల్లి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మోతుకూరి పర్వతాలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూరి మెట్లమాల్యాద్రి, పారా బుచ్చయ్య, మాధవరపు మహేశ్వర రావు, బ్రహ్మయ్య, తుమాటివెంకటేశ్వర్లు ,ముల్లపాటి మహేష్, కార్యకర్తలు మరియుమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాకర్ల ట్రస్ట్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - నెల్లూరు: కలిగిరి మండలంలో కాకర్ల ట్రస్ట్ వ్యవ స్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు కాకర్ల సురేష్ పర్యటన లో భాగంగా మండలంలోని కందుల వారిపాలెం గ్రామం లో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న మార్తుల సుధాకర్ రెడ్డిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని 10వేల రూపాయలను తక్షణ ఆర్థిక సహాయంగా అందించారు.

యూడిసి అలసత్వంతో అందని జీతాలు

- లబోదిబో మంటున్న ఉద్యోగస్తులు
- ఆసుపత్రి ముందు నిరసన
- డిఎం అండ్‌హెచ్ ఓ కు ఫిర్యాదు

విశాలాంధ్ర- నెల్లూరు: అనునిత్యం ప్రజలతో ఉంటూ వారికి ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి ముందుండే వైద్య సిబ్బందికి జీతాలందుక ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్టు బేసిక్ పని చేసే వారికి ఐదు , ఏఎన్ఎంలకు మూడు, సూపర్వైజర్లు సిహెచ్ఓ లకు నెల జీతం అందక అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీనికి అంతటికి కారణం యూడిసి గా పని చేస్తున్న విజయ్ కుమార్ అనే ఆరోపణ వినవస్తున్నాయి. విజయ్ కుమార్ శాశ్వత ప్రాతిపదికన మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యుూటీసీగా పని చేస్తున్నాడు. డిప్యూటేషన్ మీద జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు రోజులు మైపాడు లో మరో మూడు రోజులు విధులు నిర్వహిస్తున్నాడు. జొన్నవాడ ఆరోగ్య కేంద్రంలో విధులు సక్రమంగా నిర్వహించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సకాలంలో సిబ్బంది జీతాలు ఇవ్వాలి అంటే అందుకు సంబంధించిన బిల్లులను జిల్లా అధికారులకు పంపించాల్సి ఉంటుంది. అయితే ఆ దిశగా విజయకుమార్ చర్యలు చేపట్టకపోవడంతో కాంట్రాక్టు, ఏఎన్ఎంలు సూపర్వైజర్లు సిహెచ్ఓ తదితరులు 30 మంది వరకు జీతం అందక ఇబ్బంది పడుతున్నారు. గురువారం వారు డాక్టర్ అహ్మద్ బాబును కలసి తమ గోడు వెలుబుచ్చుకొని అర్జీ సైతం అందజేశారు. అక్కడి నుంచి వారు జిల్లా డిఎంహెచ్వో కు సైతం వినతి పత్రం అంద జేశారు. తమ సమస్యను పరిష్కరించి వెంటనే జీతాలు చాలా ఏర్పాటు చేయాలని వేడుకున్నారు. అంతకుముందు వారు జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో జీతాలు సకాలంలో చేయనందుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ సర్పంచ్ ,వార్డ్ మెంబర్లకు ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండలంలోని ఎల్ ఆర్ అగ్రహారం సర్పంచ్, నాలుగు పంచాయతీల పరిధిలో ఐదు వార్డుల నామినేషన్ల ప్రక్రియ గురువారం పూర్తయింది. ఎల్ ఆర్ అగ్రహారం ఎన్నికల అధికారి సతీష్ బాబు నామినేషన్ల ప్రక్రియను ప్రారం భించారు. ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. సోమవరప్పాడు, వేములపాడు పంచాయతీలలో 3 వార్డులకు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. చిన్నక్రాక,కమ్మవారిపాలేం లలో 2 వార్డులకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు.ఎల్ ఆర్ అగ్రహారం నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా జలదంకి ఎస్ ఐ ఆదిలక్ష్మి పటిష్ట చర్యలు తీసుకున్నారు.

కమ్మవారిపాలెం వార్డ్ మెంబర్ ఏకగ్రీవం

ఆదర్శంగా నిలిచిన వార్డు ప్రజలు

విశాలాంధ్ర- జలదంకి: కమ్మవారిపాలెం ఒకటో వార్డు మెంబర్ గా కర్ణం సుమలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుమలత భర్త హరీష్(44) పోయిన పంచాయతీ ఎన్నికలలో ఒకటో వార్డు మెంబర్ గా ఎన్నికై ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ క్రమంలో ఆ వార్డుకు ఎన్నిక అనివార్యమైంది. గ్రామ సర్పంచ్ తమ్మినేని సతీష్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల నామినేషన్లో సుమలత ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఇక ఎన్నికల అధికారులు ఏకగ్రీవమైనట్లుగా ప్రకటించడమే తరువాయి. అయితే ఆ పంచాయతీప్రజలు ఎంతో ఆదర్శంగా సుమలతకు అండగా నిలిచారు.

ఐతా రత్తమ్మ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర- కొండాపురం: మండలం 3 వార్డులకు ఉప ఎన్నికలు- 10 నామినేషన్లు కొండాపురం, ఆగస్టు10: మండల పరిధిలోని గత పంచాయతీ ఎన్నికలలో వార్డు మెంబర్లుగా గెలిచి పలుకారణాలతో మరణించి యుగ్గురు పంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికకు అధికారులు ఇటీవల నోటిఫికేషన్ జారీచేశారు. సాయిపేట పంచాయతీ 3 వ వార్డు సభ్యుడు మరణంతో బీసీ జనరల్ అభ్యర్థికొరకు వెలువడిన ఉప ఎన్నిక నోటిఫికేషన్కు టీడీపీ నుండి నాలుగు నామినేషన్లు, అధికార వైసీపీ నుండి ఒక నామినేషన్ దాఖలయినట్లు ఎంపీడీవో ఎమ్. బ్రహ్మయ్య తెలిపారు. గతంలో ఈవార్డు వైసీపీకి ఏకగ్రీవంగా గెలుచుకుంది. శెట్టిపాలెం పంచాయతీలో 6 వార్డు ఓసీ జనరల్ అభ్యర్థి మరణంతో అధికార వైసీపీ అభ్యర్థిని బరిలో దించకపోవడంతో అతని కుటుంబంలోని వ్యక్తికే ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరగగా గతంలో టీడీపీ ఏకగ్రీవంగా గెలుచుకున్న వార్డు తిరిగి టీడీపీ మద్దతుదారులే దక్కించుకోవడం జరిగింది. గానుగపెంట పంచాయతీలోని 7 - వవార్డు ఓసీ మహిళా అభ్యర్థి మరణించడంతో ఆవార్డుకు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈనెల 11, 12 తేదీలలో - నామినేషన్ల స్క్రూటినీ, 14 న ఉపసంహరణ గడువు ముగుస్తుందని అధికారులు తెలిపారు. 15 నఅభ్యర్థుల ప్రకటన, 19న ఉప -ఎన్నిక జరుగుతుందని ఈ సంరద్భంగా వారు తెలిపారు.

గృహహింసపై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: 'మహిళలపై జరుగుతున్న గృహ హింసకు సంబంధించి అనేక గృహ హింస కేసులు ఇప్పటికీ రిజిస్టర్ కాకుండా ఉన్నాయనేది వాస్తవం కాదా? అలా అయితే, దేశంలో గృహింసపై అవగాహన పెంచడానికి ఏవైనా చర్యలు తీసుకున్నారా? గృహ హింస కేసుల గురించి తెలిపేందుకు ముందుకు వచ్చిన మహిళలకు ఎలాంటి సహాయం చేస్తున్నారు? జాతీయ గృహ హింస హెల్ప్ లైన్ ద్వారా దాఖలు చేసిన ఫిర్యాదు దారులు అవసరమైన సహాయం పొందారా? అలా అయితే, దాని వివరాలు కాకపోతే, దానికి కారణాలు ఏమిటి? తెలపండి..' అని రాజ్యసభలో బీద మస్తాన్ రావు ప్రశ్నించారు. దీనికి కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ ఈ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ పోలీస్ 'పబ్లిక్ ఆర్డర్' భారత రాజ్యాంగం లోని ఏడవ షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర సబ్జెక్ట్‌లు అని, శాంతి భద్రతలు, పౌరుల రక్షణ పౌరుల ఆస్తి రక్షణ, మహిళలు పిల్లలపై నేరాల విచారణ గృహ హింస కేసులతో కలిపి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిందన్నారు. సెక్షన్-9 ప్రకారం 'ది ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ ఎగైనెస్ట్ డొమెస్టిక్ వైలెన్స్ చట్టం, 2005 ప్రకారం రక్షణ అధికారి గృహ హింస కేసులను ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత మేజిస్ట్రేట్‌కు నివేదిస్తారని, మేజిస్ట్రేట్‌కు విధుల నిర్వహణలో సహాయం చేస్తారని తెలిపారు. పిడబ్ల్యూడివిఏ నిబంధనల ప్రకారం వాస్తవ స్థితిని, అన్ని సంబంధిత అంశాలు పరిశీలించిన తర్వాత ఒక వ్యక్తి పై నేర నిర్ధారణ న్యాయ వ్యవస్థ పరిధిలోకి వస్తుందని చెప్పారు. పిడబ్ల్యూడివిఏ గృహ హింస పరిధిలో వరకట్న వేధింపులను నిర్వచిస్తుంది ? దానికి వ్యతిరేకంగా రక్షణ ఆర్డర్, రెసిడెన్స్ ఆర్డర్ మొదలైనవి వరకట్న వేధింపుల నుండి రక్షణ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సమాచారం ప్రకారం 2019వ సంవత్సరంలో 553 కేసులు, 2020వ సంవత్సరంలో 446, 2021 లో 507 కేసులను సిడబ్ల్యూడివిఏ కింద నమోదు చేశారన్నారు. అంతే కాకుండా, ప్రభుత్వం నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ వారి రాష్ట్రాలలోని సహచరుల ద్వారా సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ఆడియో - విజువల్ సమావేశాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మొదలైన మహిళలు, పిల్లల భద్రత పిడబ్ల్యూడివిఏ పై ప్రజలను చైతన్యవంతం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. వీటికి అదనంగా మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలు మహిళలు పిల్లల భద్రతకు సంబంధించిన వివిధ సమస్యలపై ఎప్పటికప్పుడు రాష్ట్రాలు, యూటీలకు సలహాలు జారీ చేస్తున్నాయని అన్నారు. ఎన్‌సిడబ్ల్యూ 'పాన్ ఇండియా లీగల్ అవేర్‌నెస్' ప్రోగ్రామ్ ని నేషనల్ లీగల్ సర్వీసెస్ సహకారంతో అట్టడుగు స్థాయిలో ఉన్న మహిళల కోసం నిర్వహించిందని తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ నేషనల్ లీగల్స్ సర్వీసెస్ అథారిటీ సహకారంతో మొత్తం 2351 తాలూకా లీగల్ సర్వీసెస్ కమిటీలను తాలూకా కోర్టు సముదాయాలలో ఏర్పాటు చేసిందని, జిల్లా న్యాయ సేవల అధికారులు తాలూకా ప్రధాన కార్యాలయం కాని 67 చోట్ల 2418 స్టేషన్లలో చట్టపరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించా రన్నారు. కేంద్ర ప్రభుత్వం మిషన్ శక్తి అనే పథకాన్ని మహిళల భద్రత సాధికారతకు అమలు చేస్తోందని తెలిపారు.

మాజీ మంత్రి ని కలసిన తటవర్తి రమేష్

విశాలాంధ్ర - కావలి: మాజీ నీటిపారుదల శాఖ మంత్రి బోండా ఉమామహేశ్వర రావు ను పట్టణానికి చెందిన ప్రముఖ రియల్టర్ తటవర్తి రమేష్ విజయవాడ టిడిపి కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ను దుశ్శాలువాతో సత్కరించారు. టిడిపి కావలి రాజకీయాలను రమేష్ నుండి మాజీ మంత్రి అడిగి తెలుసుకున్నారు. కావలిలో జరిగిన పలు సంఘటనల వివరాలు, రియల్ ఎస్టేట్ రంగంలో ఒడిదుడుకులు, తదితర విషయాలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కావలిలో ఆర్యవైశ్యులు శాతం ఎక్కువగా ఉన్నారని, మీరంతా మమేకమై టిడిపి గెలుపులకు కృషి చేయాలని కోరారు.

దేశభక్తి కలిగి ఉండాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర -ముత్తుకూరు: దేశంలో ఉన్న ప్రతి వ్యక్తికి దేశభక్తి ఎంతో అవసరమని ఎంపీడీవో కే ప్రత్యూష తెలిపారు. కేంద్రం ఆధ్వ ర్యం లో జరు గు తున్న నా భూమి, నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అనే కార్యక్రమం మండలంలోని తాళ్లపూడి సచివాలయం వద్ద గురువారం జరిగింది. ఈ సందర్భంగా స్వతంత్ర పోరాట యోధుడైన పంట రమణారెడ్డిని సన్మానించారు. అనం తరం దేశభక్తి పట్ల ప్రతి ఒక్కరు అంకితభావంతో ఉండాల్సిన అవసరం ఉందని ఆమె ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో ఒకరినొకరు అర్ధం చేసు కుంటూ, సహకరించుకుంటూ సాగాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో పనిచేసిన జాతీయ నాయకుల చిత్ర పటాలకు కూడా తోలు మొదలు వేసి వారి సేవలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రాజేష్, ఉప సర్పంచ్ గోపాల్, హరికృష్ణ, సుధీర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నులి పురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర -బిట్రగుంట: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా బోగోలు మండలం కప్పరాళ్ల తిప్పలోని బాలయోగి బాలికల గురుకుల పాఠశాలలో గురువారం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కోవూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి సీమ తబసం తమ వైద్య సిబ్బందితో పంపిణీ కార్యక్రమం చేపట్టగా కావలి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బ్రిజిత మాత్రలను అందజేశారు . పై కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వైద్య సిబ్బంది, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- లింగసముద్రం : లింగ సముద్రంప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మొత్తం 57 పాఠశాలల్లో మరియు 45 అంగనవాడి కేంద్రంలో 5857 మంది బాల బాలికల కు సంబంధించి 5608 మందికి నులిపురుగుల నివారణ కార్యక్రమం నివారణ మాత్రలు పంపిణీ జరిగింది ఈకార్యక్రమంలో డాక్టర్ రమేష్ గస్థానిక కే.ఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పిల్లలకు ఆల్బండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగినది పెదపవని సెక్టర్ పరిధిలో డాక్టర్ అనురాధ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారుహాజరుకాని పిల్లలకు ఆగస్టు 17నజరుగు మా అఫ్ డే కార్యక్రమంలోనులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ జరుగుతుందని తెలిపారు

ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు ఏపీఎస్ ఆర్టీసి రాపూరు డిపో ఆవరణలో డిపో మేనేజర్ వై.అనిల్ కుమార్ అధ్వార్యాన ఆదర్శ ఉద్యోగు లకు అభినం దన సభ నిర్వ హిం చారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధినిర్వహణలో ప్రయాణీ కులలో మర్యాద పూర్వకం గా మాట్లాడుతూ సంస్థకు మంచి పేరు తేవాలని, డ్రైవర్ డ్యూటీ సమయం లో సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలియజేసినారు. తదనంతరం అంకిత భావం తోపని చేసిన జులై 2023 నెల లో అత్యధిక ఈ పి కే సాధిం చిన కండక్టర్స్ కు క్యాష్ అవార్డు లు ఇచ్చినారు.అత్యధిక ఆదాయం తెచ్చిన ఉద్యోగులు- ఎస్ కె హబీబ్ 507 232 రూ 5 వందలు ,డి.శ్రీహరి ఈ 5174 06 రూ 4 వందలు,ఎం మల్లికార్జున రావుకు నగదు అందించారు.

అజాదీకి అమృత్ మహోత్సవంలో ర్యాలీ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం గోనుపల్లి ఉన్నత పాఠశాలలో రాపూరు మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ , ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన పాలక వర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకు మార్ రెడ్డి, ప్రధానోపాధ్యాయు లు ఆచార్య నాగేంద్ర కుమార్ ఆధ్వర్యాన ఆజాదీకి అమృత్ మహోత్సవం నిర్వహించారు. గోనుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఉమామహేశ్వరి ఈవీ మస్తానయ్య డబ్ల్యూఏ, మహి ళా సంరక్షురాలు యామిని, వాలంటీర్లు, గ్రామస్థులు అందరూ కలిసి ఆజాదీకి అమృత్ మహోత్సవం లో భాగంగా నా మట్టి నా దేశం నినాదం తో ర్యాలీ పాత స చివాలయ ప్రాంగణం నుండి కొత్త సచివాలయం కొనసాగింది.

పలు కార్యక్రమాల్లో కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయ కుమారి ఉత్తర క్రియలలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, కావ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీడీపీ నాయకుడు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం పాల్గొన్నారు. స్థానిక జనతాపేట సౌత్ లోని రవిచంద్ర నివాసానికి వెళ్లి విజయకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక వెంగళరావు నగర్ శివాలయం వీధిలోని జర్నలిస్ట్ చిలకపాటి మనోహర్ అమ్మమ్మ రవణమ్మ ఉత్తర క్రియల కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, ఆయన అభిమా నులు పాల్గొన్నారు.

రాపూరు టౌన్ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ లేరు..

- పథకాలు అందేదెలా?

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు టౌన్ సచివాలయం బిట్ -1 లో డిజిటల్ అసిస్టెంట్ 6 నెలలు సెలవు లో ఉండటం మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ డెప్యూటేషన్ మీద ట్రాన్సఫర్ అయి ఉండడం తో ఇంచార్జి లు కూడా లేకపోవ దం తో సీఎం వైస్ జగన్ మోహ న్ రెడ్డి అందించే గవర్నమెంట్ పథకాలు అర్హత గల వారికి అందడంలేదు. డిజిటల్ అసిస్టెంటు, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆ యా పథకాల కు చెందిన అర్హత ఉన్న లబ్ధిదారుల పేర్లు కంప్యూటర్ లో ఎంటర్ చెయ్యాలి, ఈ నెల లో వైస్సార్ చేయూత పథకం మొదలైనవి రాపూరు టౌన్ ప్రజలకు అర్హత గల వారికి ప్రభుత్వ పథకాలు అందాలన్న ముందు అధికారులు రాపూరు టౌన్ సచివాలయం బిట్ -1 లో ఇంచార్జి డిజిటల్ అసిస్టెంట్, ఇంచార్జి వెల్ఫేర్ అసిస్టెం ట్ లను నియమించే చర్యలు మండల ఎంపీడీఓ చర్యలు తీ సుకోవాలని అర్హ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్. నూరేనబి నెల్లూరు కలెక్టర్ కి విలేకరుల సమావేశంలో కోరారు.

పచ్చని చెట్లను పెంచడానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఆజాద్ కా అమృత మహోత్సవం భాగంగా నా భూమి -నా దేశం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం అంకభూ పాలపురం, అయ్యవారిపల్లి, శాఖవరం, పోలినేనిపాలెం, శామీర్ పాలెం, కొండారెడ్డి పాలెం గ్రామపంచాయతీ లలో చెట్లు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, ఎంపీడీఓ చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ విధిగా, విరివిగా చెట్లను నాటి, వాటిని సంరక్షించాలని ప్రజలకు తెలియజేశారు. చెట్లను మనం సంరక్షిస్తే, అవి మనల్ని సంరక్షిస్తాయని , అదేవిధంగా చెట్లు పెరగడం వలన వర్షాలు ఎక్కువ పడేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర,సర్పంచ్ లు ప్రగడ ఆదిలక్ష్మి,దేగా వెంకటేశ్వర్లు,గద్దం భవాని,అనుమోలు అమరేశ్వరి, పులి నరసింగరావు,ఎంపీడీఓ రఫిక్ అహ్మద్,పంచాయతీ కార్యదర్శులు అనిల్ రవికుమార్,వెంకటేశ్వర్లు, కొండారెడ్డి పాలెం ప్రధానోపాధ్యాయులు మన్నం మాధవరావు, గ్రామ నాయ కులు ఎల్ఐ సీ మాల్యాద్రి, కుమ్మరి మాల్యాద్రి, ప్రగడ వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి తిరుపతి రెడ్డి, అనుమోలు సుబ్బారావు, నవులూరి హజరత్తయ్య, వడ్లమూడి రమేష్, దివి వీరయ్య, దామా వెంకటేశ్వర్లు, మల్లయ్య, మాల్యాద్రి, గద్దం మాధవరావు,గద్దం శివరామయ్య, సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం

విశాలాంధ్ర -కలువాయి : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కుంట బడి పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మందులను డాక్టర్ శివప్రసాద్ విద్యార్థుకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లోని ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసులోపు 9444 మంది విద్యార్థిని, విద్యార్థులకు నులి పురుగుల మందులను అందజేశామని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి నులుపురుగు మాత్రలను తీసుకొని వారిఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో. జడ్పిటిసి,బి. అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకులు లేని ప్రతి గ్రామంలో పోస్టాఫీసులు ప్రారంభం

విశాలాంధ్ర-రాపూరు:ప్రజలందరకు చేరువయ్యేలా అన్ని రకా ల సేవలను అందిస్తోందని గూ డూరు పోస్టల్ సూపరింటెండెం ట్,ఎస్ఎస్ వివికె కుమార్ తెలిపారు. అయన తెలియ జెస్తు బ్యాంకింగ్ సర్వీసెస్ లేని ప్రతీ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ల ను ప్రారంభిస్తున్నట్లు దానిలో భాగంగా రాపూరు మండలం లోని గుండవోలు సబ్ పోస్ట్ ఆ ఫీస్ పరిధిలోని గరిమెనపెంట గ్రామంలో నూతనంగా బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రా రంభిచారని, ఒక పోస్ట్ మాస్టర్, ఒక అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ల తో గ్రామస్తుల సమక్షంలో ఈ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభిం చారమని తెలిపారు. ఈ సమావేశంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గువ్వల ప్రసాద్, త పాలా సిబ్బంది, గ్రామ సర్పంచ్ టి అంకయ్య జి. మ ధురెడ్డి పాల్గొన్నారని గ్రామంలో అందరు తపాలా సౌకర్యాలు వాడుకోవాలని, అన్ని రకాల వారికి అనువుగా ఉన్న చిన్న మొత్తాల పథకంలో ఖాతాలు ఓపెన్ చేయాలనీ కోరారు. ప్రతీ ఒక్కరి జీవిత భద్ర తకు తక్కువ ప్రీమియం, ఎక్కు వ బోనస్ కల్గిన గ్రామీణ తపా లా జీవిత బీమా పాలసీ తీసు కోవాలని కోరారు. ప్రతీ ఒక్కరు ఖాతాలు ఓపెన్ చేసి కొత్తగా ఓపెన్ చేసిన బ్రాంచ్ పోస్ట్ ఆఫీ స్ అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోపోస్టల్ ఇన్‌స్పెక్టర్ గువ్వల ప్రసాద్, సర్పంచ్ టి.అంకయ్య, జి. మ ధురెడ్డి, పోస్టల్ సిబ్బంది, గ్రామ స్తులు పాల్గోన్నారు. తదనంత రం ఎస్ఎస్ వి కే కుమార్ అధ్య క్షతన ప్రధానమంత్రి మోడీ పిలు పునిచ్చిన హర్ గర్ తిరం గా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిం చారు. ప్రతి పోస్టాఫీసులో రూ.25కే జాతీయజెండా అమ్ము తామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సర్పంచులకు నిధులను విడుదల చేయాలి

- బిజెపి, జనసేన ధర్నా..భారీ ర్యాలీ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బిజెపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. తొలుత విఆర్‌సి గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బి.శివ నారాయణ, అధికార ప్రతినిధి కర్ణాటక ఆంజనేయ రెడ్డి మాట్లాడారు. సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకే వైసిపి ప్రభుత్వం నిధులను వేయ కుండా ఆపేసిందని విమర్శించారు. సుమారు నుంచి సర్పంచుల ఖాతాలలో ప్రభుత్వం నిధులు పోవడం అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దాంతో సర్పంచులు కార్యాలయాలలో తదితర ఖర్చుల కోసం సొంత నగదు తో అప్పులు చేసి ఖర్చు చేశారని తెలిపారు. దాంతో అప్పులు పేరుకుపోయి నలుగురు సర్పంచులు రాష్ట్రంలో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వైసిపి ధోరణి వలన సర్పంచులు తీవ్ర నష్టాన్ని చూశారని తెలిపారు. తక్షణమే సర్పంచుల ఖాతాలలో ప్రభుత్వం నిధులు వేసేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బిజెపి, జనసేన జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, మనుక్రాంత్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని విమర్శించారు. ఇటువంటి నియంత ధోరణి ప్రభుత్వం మానుకొని, వెంటనే సర్పంచుల ఖాతాల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సర్పంచులు సొంత నగదు తో కార్యాలయాలను నడుపు తున్నారని తెలిపారు. ఎందరో సర్పంచులు గత్యంతరం లేక రుణాలు తెచ్చుకొని నడుపుతుండడం, కార్యాలయాల ఖర్చులకు, కరెంటు బిల్లులు తదితర ఖర్చులు చేస్తున్నారని తెలిపారు. సర్పంచులను వైసీపీ ప్రభుత్వం నామమాత్రంగా ఎన్నుకునేలా ప్రకటించార అని ప్రశ్నించారు. సర్పంచులకు విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి నాయకులు ఆర్ డి విల్సన్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాకశిరి ఫణిరాజు , రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు కంచర్ల మురళీకృష్ణమనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బి శ్రీనివాసులు, గద్దం విజయ్ కుమార్ యాదవ్, ఎర్రబోలు రాజేష్, వంశీధర్ రెడ్డి, రఘునాథరాజు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:నులిపురుగు ల వల్ల రక్తహీనత వ్యాధి వస్తుందని జాగ్రత్తలు పాటిస్తే నులిపురుగులను నివారించవచ్చని చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జ్యోతి రాణి తెలిపారు.జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా మండలం లోని చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గురువారం కార్యక్రమం ప్రారంభించారు. కావలి ఎడవల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎంఓ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసి మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి రాణి మాట్లాడుతూ, చిరవణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1847 మంది 19 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని తెలిపారు. వారిలో 1682 మందికి మాత్రలు మింగించామని తెలిపారు. ఐటిఐ కాలేజ్ ,జిల్లా పరిషత్ పాఠశాల లు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలలు అంగన్వాడీ కేంద్రంలో గల 1 - 19 సంవత్సరాల వరకు వయసు ఉన్న పిల్లలకు ఆల్బెండాజోలు మాత్రలు డాక్టర్ తునిసబేగం , జ్యోతి రాణి, ఆధ్వర్యంలో మింగిం చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు, వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎస్ పేటలో: ఏఎస్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ మంజులమ్మ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ భోజనానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులు సబ్బుతో బాగా కడగాలని విద్యార్థులకు సూచించారు. మట్టిలో ఆడుకున్న తర్వాత చేతులు కడుక్కున్న తర్వాతే తినాలని సూచిం చారు. జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరి చేరవని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పంట కొత్త ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాబోయే రబీ సీజన్లో ప్రతి ఒక్క రైతుభరోసా కేంద్రం సిబ్బంది తప్పని సరిగా పంట కొత్తప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.హేమంత్ భరత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వలేటి వారిపాలెం రైతు భరోసా కేంద్రంలో మండలంలోని గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయ కులకు పంట కోత ప్రయోగాల, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై శిక్షణను మండల వ్యవసాయ అధికారి ఎం.హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ గణాంక అధికారి కృష్ణవేణి, కందుకూరు ఉద్యానవన శాఖ అధికారి పి బ్రహ్మసాయి హాజర య్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ మాట్లా డుతూ రాబోయే రబీ సీజన్లో ప్రతి ఒక్క రైతు భరోసా కేంద్రం సిబ్బంది తప్పని సరిగా పంట కొత్త ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలని సూచిం చారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలు ఈ పంట నమోదు చేయా లని సిబ్బందికి సూచించారు. అనంతరం సహాయ గణాంక అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు చేయవ లసిన పద్ధతి, దాని ప్రాముఖ్యత రైతు భరోసా కేంద్రం సిబ్బందికి వివరిం చారు. అనంతరం ఉద్యానవన శాఖ అధికారి పి. బ్రహ్మసాయి మాట్లా డుతూ ఉద్యానవన శాఖ ద్వారా అమలు పరిచే పథకాల గురించి వివరిం చారు. డ్రిప్పు స్ప్రింక్లర్లు కోసం రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు పా ల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో కమిషనర్

విశాలాంధ్ర -నెల్లూరు(కార్పొరేషన్): ఒక టి నుంచి 19 ఏళ్ల మధ్యనున్న వయసు వారిలో రక్త హీనతను నివారించి, వారి ఆరోగ్య పరిస్థితిని, పౌష్టికాహార లభ్యతను, పెరుగు దలను, జీవన ప్రమాణాలను పెంపొందించే లక్ష్యంతో ప్రతీ ఏటానిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలనా దినోత్సవంలో విద్యార్థులకు మందులు వాడుకొనే విధంగా అవగాహన కల్పించాలని కమిషనరు వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. స్థానిక పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, మానవ వనరుల అభివృద్ధిశాఖ, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖల సహకారం తో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవంని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని పేర్కొ న్నారు. ఇందులో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సాంకేతిక విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1-19 ఏళ్ల మధ్య వయసున్న వారికి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. నులిపురుగుల వ్యాప్తి ప్రాణాంతకమైన భారంగా మారిన దేశాల్లో మనదేశం కూడా ఉందన్న విషయాన్ని డబ్ల్యుహెచ్ ఓ ఇప్పటికే ప్రకటిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచల య్య, డిప్యూటీ డిఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌జీవో రాష్ట్ర మహాసభలకు రండి..

కలెక్టర్‌కు ఎన్‌జీవో అసోసియేషన్ నాయకుల ఆహ్వానం

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్: విజయ వాడలో జరగబోయే ఏపి ఎన్జీవో సంఘం 21 వ రాష్ట్ర మహాసభలకు రావాలని కలెక్టర్,జిల్లామేజిస్ట్రేట్ యం.హరినారా యణ్ ని ఏపీయన్‌జీవోస్ అసోసియేషన్ నాయకులు గురువారం ఆహ్వానిం చారు. 21 రాష్ట్ర మహాసభలకు ఏపీ యన్ జీ ఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకటస్వామి రాష్ట్ర మహాస భలకు కలెక్టర్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య, ఈదురు విజయకుమార్, జిల్లా మహిళా విభాగం ఛైర్ పర్సన్ ఉదయగిరి చిన్నమ్మ, నెల్లూరు నగర అధ్యక్షులు, చిలకా రామ కృష్ణారెడ్డి, నగర కోశాధికారి కెవీ సురేష్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సీ, నియోజక వర్గ పరిశీలకులను కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజక వర్గ సమన్వయ కర్త నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసేందుకు వచ్చిన తూర్పు రాయలసీమ టీచర్స్ ఎంఎల్సి వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాపూరు తెలుగుగంగ అతిథి గృహానికి వచ్చారు. అక్కడ వారిని రాపూరు మండల ప్రముఖులు, సుదీర్ఘ రాజకీయ పాపకన్ను కుటుంబ సభ్యులైన వైసిపి సీనియ ర్ నాయకులు రాపూరు మండల ఎఎంసి మాజీ చైర్మన్ పాపకన్ను మధు సూదన రెడ్డి, అబ్బాయి పాపకన్ను దయాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

నాలుగేళ్లలో రెవెన్యూ వ్యవస్థలో అనేక సంస్కరణలు

రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: వందేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చేశారని, 20 ఏళ్లు గా ఎలాంటి హక్కులు లేకుండా సాగు చేస్తున్న రైతుల భూములకు హక్కులు కల్పించామని, రూ.12800 కోట్లతో రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలిచ్చామని, డబుల్ రిజిస్ట్రేషన్లు లేకుండా రిజిస్ట్రేషన్ చట్టం లో సవరణ తెచ్చామని, ఇకపై గ్రామ సచివాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తామని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే రెవెన్యూ వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింద న్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో రెవెన్యూ సదస్సు ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని అనేక కార్యక్రమాలు రెవెన్యూ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే సుమారు వంద ఏళ్లకు పైగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించామని, 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించామని చెప్పారు.ఎన్నో ఏళ్లుగా సాగులోఉన్న భూమికి ఆ సాగు దారుడ్నే యజమానినిచేసే కార్యక్రమాన్ని అధికారికంగా చేపట్టా మన్నారు. భూమిని ప్రజల వద్దకు చేర్చాలనే, ఆ భూమివల్ల వారిస్థితిగతులు మారాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. ఆత్మకూరులో సుమారు 20 వేల ఎకరాలు చుక్కల భూములకు సంబం ధించి రైతులకు హక్కులు కలిపిస్తున్నామని, మరో 6 వేల ఎకరాలు కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు.పార్టీలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా సంక్షేమాన్ని అందిస్తున్నామని, కుల,మతాలకు అతీతంగా పథకాలను వర్తింపజేస్తు న్నామన్నారు. పేదలసొంతింటి కలనునెరవేర్చేందు కు రూ.12 వేల800 కోట్లు వెచ్చించి 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని చెప్పారు. ఇనాం భూముల యజమానులకు కూడా పూర్తిహక్కులు కల్పిస్తున్నామని, ఎలిజిబుల్ రైట్స్ ఇస్తున్నామని, ఆత్మకూరులో కూడా 2700 ఎకరాల భూమికి ఎలిజిబులిటి కల్పిస్తున్నామన్నారు. భూవివాదాలను శాశ్వతంగా పరిశీలిం చేందుకు వందేళ్ళ అనంతరం భూముల రీసర్వేకు 1500 కోట్లతో శ్రీకారం చుట్టామని, ఆధునిక యంత్ర పరికరాలతో పూర్తి స్థాయిలో నిష్పాక్షిక ధోరణి లో సర్వే చేస్తున్నామన్నారు. ఈ సర్వే దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని, మనం చేపడుతున్న సర్వే ని కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లో కూడా చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. ఒక రూపాయి కూడా ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా హద్దు రాళ్ళు వేసి,డాక్యుమెంట్లు ఇస్తున్నా మన్నారు. డబల్ రిజిస్ట్రేషన్లు జరగకుండా రిజిస్ట్రేషన్ చట్టం లో కూడా మార్పు తీసుకు వచ్చామని, దీంతో రిజిస్ట్రేషన్ అయిన వెటనే మ్యుటేషన్ అయ్యేలా సాఫ్ట్వేర్ను రూపొందిస్తున్నా మన్నారు. ప్రతి సచివాల యంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులు బాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అమలు చేసే శాఖ నుంచి ప్రజలకు, రైతులకు మేలు చేసే శాఖగా రెవెన్యూ శాఖ గుర్తింపు పొందిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రీసర్వే కింద 118 గ్రామాల్లో భూముల సర్వే పూర్తి చేసి రైతులకు భూ హక్కు పత్రాలు అందించామని చెప్పారు. మిగిలిన 40 గ్రామాలలో త్వరలో పూర్తి చేస్తామన్నారు. చుక్కల భూములకు సంబంధించి 43 వేల ఎకరాల భూములకు విముక్తి కల్పించి ధ్రువీకరణ పత్రాలు అందించినట్లు చెప్పారు. భూములకు పూర్తి హక్కులు కల్పించి రైతులకు సంతోషం నింపడమే లక్ష్యంగా రెవెన్యూ శాఖ పని చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో రెవిన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. వీఆర్వోలు, వాలంటీర్లతో రెవెన్యూ సమస్యలపై ఇంటింటి సర్వే చేపట్టామని, ఈ సర్వేలో వెలుగు చూసిన రెవెన్యూ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడ తామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న అసాధారణ నిర్ణయాలతో ఆత్మకూరు నియోజకవర్గం లోని రైతులకు ఎంతో మేలు చేకూరిందని చెప్పారు. ఈ రెవెన్యూ సదస్సు లో చుక్కల భూముల పై హక్కులు కల్పిస్తూ ధృవీకరణ పత్రాలు అందజేశారు. స్వమిత్వ ఆస్తి కార్డు లను మంత్రి కలెక్టర్ ,ఎమ్మెల్యే అందించారు. ఈ సదస్సులో నియోజక వర్గ పరిశీలకుడు గురుమోహన్, మాజీ ఎమ్మెల్సీ రాఘవేంద్ర రెడ్డి, జేసీ కూర్మనాథ్, ఆర్డిఓ కరుణ కుమారి, డిపిఓ సుస్మిత, ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర-రాపూరు:జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భం గా మండలంలోని అ న్ని పాఠశాలలో, కళా శాలలో విద్యార్థి విద్యా ర్థి నులకు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వెపినాపి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రమీల రాజ్యకుమారి పర్య వేక్షణలో నిర్వహిం చారు. రాపూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ అప్పాజి, ఎం ఈఓ శ్రీనివాసులు పిల్లలకు నులిపురుగుల మాత్రలు మింగించి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరు వైజర్ జి. లింగమూర్తి, ఏఎన్ఎం ఆర్. కాంతమ్మ, ఎస్ యుఓ జె. వెంకటేశ్వరరావు, టి బి సూపర్ వైజర్ శ్రీనివాసులరెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్ విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: ప్రభు త్వం ప్రతిష్టా త్మ కంగా ఈనెల 9వ తేదీ నుండి15వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన "నా భూమి నాదేశం" కార్యక్ర మంలో భాగంగా గురువా రం కావలి పట్టణంలోని ఎమ్మెస్సా ర్ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థు లు ర్యాలీ చేపట్టారు. ముందుగా ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు విద్యార్థు ల చేత ప్రతిజ్ఞ చేయించారు. భారత దేశాన్ని 2047 లో అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్న కలను సాకారం చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్ల ను, పౌరుల ను గౌరవించుకోవడం, భారత దేశ సంస్కృతి, సాంప్రదాయలను తెలియ పరచ డం బానిస మనస్తత్వ జాడలను వేరు చేయడం, పౌరుల విధులు తెలపడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి. కిరణ్, ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మొహమ్మ ద్ హుస్సే న్, కే.అనురాధ, అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

యాచకులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ స్కంధపురి సోమేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న యాచకులకు దాతల సహకారంతో స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి కార్యదర్శి శీలం వెంకటేష్ మైత్రేష్ పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం అర్జీలు పునరావృతం అయితే చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: జగనన్నకు చెబుదాం కార్యక్ర మంలో వచ్చే అర్జీలు సక్రమంగా పరిష్కరిం చకుండా రీఓపెన్ అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ హెచ్చ రించారు. స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగ ణం నుంచి జిల్లాలోని మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , వివిధ శాఖల అధికా రులతో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ మూడు నెలలుగా చెబుతున్న జేకేసి అర్జీల పరిష్కారంలో ఇంకా తప్పులు చేస్తున్నారని, అర్జీల పరిష్కారంలో తప్పులు జరిగి అర్జీ రీఓపెన్ అయితే వారిపైతగిన చర్యలు తీసు కుంటామని కలెక్టర్, స్పష్టం చేశారు. పరిష్కరించాల్సిన అర్జీ మీ కార్యాలయానికి సంబం ధించింది కాకపోతే సంబంధిత శాఖ అధికారులకు పంపించాలని సూచించారు. ఆ శాఖ అధికారులు అర్జీని పరిశీలించి సత్వరమే ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీ వచ్చిన తరువాత సరిగా చదివి అర్థం చేసుకోవడం, అర్జీదారుని కలుసుకోవడం , వారితో మాట్లాడి వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాల న్నారు. సమస్య పరిష్కారం అయితే ఎండార్స్‌మెంట్ ఇచ్చి ఫొటోస్ అప్‌లోడ్ చేయాలన్నారు. వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా పరిష్కారం చేయాలన్నారు. వాహన మిత్రలకు సంబం ధించిన పెండింగ్ దరఖాస్తులు ఉంటే వెంటనే పరిష్కరిం చాల న్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులు నష్టపోతే సంబం ధిత అధికారుల నుండి వసూలు చేసి లబ్ధి దారులకు చెల్లించే విధంగా చర్యలు చేపడతామన్నారు. అధికారులందరూ సచి వాలయాల సందర్శనపై దృష్టి పెట్టాలని, ఇచ్చిన టార్గెట్స్ చేరు కోకపోతే చర్యలు తీసు కుంటా మన్నారు. జగనన్న సుర క్ష కు సంబంధించి ఇంకా కొన్ని సర్టిఫి కెట్లు జారీ చేయవలసి ఉందని వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ ఉన్న బర్త్ సర్టిఫికెట్లు వారం రోజుల్లో గా జారీ చేయాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలను జల్లెడ వేసి పట్టుకుని వారందరినీ పాఠశా లలో చేర్పించా లన్నారు.ఆడుదాం ఆంధ్రా పై దృష్టి పెట్టండి. వికాస్ మర్మత్ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి మండల అధికారులు ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువమంది భాగస్వాములు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. ప్రతి వీడియో కాన్ఫరెన్స్ లో చీఫ్ సెక్రటరీదీని ప్రాధాన్యత గురించి తెలియ జేస్తున్నారని , ప్రైజ్ మనీ కూడా ఎక్కువగా ఉందని అందువల్ల ప్రతి మండలం నుండి ఎక్కువమంది భాగస్వాములు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంత ప్రాధాన్య త ఇచ్చారో అంతే ప్రాధాన్యత ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి ఇవ్వాలని సూచించారు. దీనిపై నిర్లక్ష్యం వహించే వారిని చర్యలకు జిల్లా కలెక్టర్ వారికి సిఫారసు చేస్తామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ , డిఆర్వో వెంకట నారాయణమ్మ, సబ్ కలెక్టర్ శోభిక ,అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ, జడ్పీ సీఈవో చిరంజీవి జిల్లాలోని ఆర్డీవోలు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర- ఉదయగిరి: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని దళిత వాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి ఎన్ మల్లికార్జున్ మండల విద్యాధికారి(2) తోట శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థుల చేత ఆల్బెండజోల్ మాత్రలు మింగించి మాట్లాడు తూ ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల కడుపులోని నులిపురుగులు నివారణ అయి కడుపులో నొప్పి రాకుండా ఉంటుం దన్నారు. ప్రతి విద్యార్థి శుభ్రత పాటిస్తూ ఆహారాన్ని తీసుకునేటప్పుడు శుభ్రం చేసి తీసుకో వాలన్నారు. మరుగు దొడ్లు ఉపయోగించే ముందు కాళ్లకు చెప్పులు ధరించా లన్నారు. ఈ విధంగా శు భ్రతలు పాటిస్తే కడుపులో నులి పురుగులు నివారించు కోవచ్చన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు అందిం చాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు షేక్ షబ్బీర్, పాఠశాల ఉపా ధ్యా యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాలొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర - కావలి: ప్రతీ విద్యార్థి తమ రక్తగ్రూపు తెలుసుకుని, తమ గుర్తింపు కార్డులో నమోదు చేయించుకో వాలని కావలి పాత పూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని యన్ పద్మ తులసి పేర్కొన్నారు. గురువారం కావలి పాతవూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో 100 మంది యన్‌సిసి విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారిచే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మ తులసి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన రక్త గ్రూపును తెలుసు కోవడం ఏంతో అవసరమని తెలియజేస్తూ, ఉచితంగా రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకా మధుసూధన్, ఎన్.సి.సి అధికారి షేక్. మస్తాన్ వలి, రెడ్ క్రాస్ రక్త కేంద్రం సిబ్బంది పద్మావతి, శేషమ్మ, ఎన్‌సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గం పరిధిలోని 19 డివిజన్ కి చెంది న బీజేపీ జిల్లా కార్య దర్శి, ఆ పార్టీ సీనియర్ నేత కాయల మధు, సుమారు 300 మందితో టీడీపీలో గురువారం చేరారు. టీడీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఆయన టిడిపిలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ లో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. టీడీపీ వైపు ప్రతి ఒక్కరూ ఆకర్షితులవుతున్నారని, ప్రతి కార్యకర్త ఆకాంక్ష లకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. వైసిపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. పార్టీలో నూతనం గా చేరిన కాయల మధు మాట్లాడుతూ టీడీపీ ని మరింత బలో పేతం చేసేందుకు తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ నేత నూకరాజు మదన్‌మోహన్ రెడ్డి, కటకం చైతన్య, మురళీమోహన్, కరణం హజరత్ నాయుడు, సాయి సునీల్ పాల్గొన్నారు.

లారీ కింద పడి యువకుడు మృతి

-మృతుడు గుత్తికి చెందిన వ్యక్తిగా గుర్తింపు

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని బద్దెవోలు గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో వెంకన పాలెం మలుపు వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కర్నూలు జిల్లా గుత్తికి చెందిన రాధాకృష్ణ(25)దుర్మరణం చెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు..గూడూరు నుంచి బద్వేల్ గ్రామ వైపు వస్తున్న లారీని బద్వేలు నుండి గూడువైపు మోటార్ సైకిల్ లో రాధాకృష్ణ వెళుతున్నాడు. ఈ ప్రమాదంలో లారీ దగ్గరకు వచ్చే సమయంలో రోడ్డు అంచులో స్లిప్ అయి మోటార్ సైకిల్ బోల్తా పడింది. దీంతో రాధాకృష్ణ లారీ చక్రాల కింద పడి నలిగి ప్రాణాలు విడిచినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి. ఇక్కడ జగన్ రెడ్డి పొలాల వద్ద ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. రాధాకృష్ణ తండ్రి కట్టువపల్లి శివాలయంలో పనిచేస్తున్నట్లు వెంకన్న పాలెం గ్రామస్తులు తెలిపారు. ఇటీవల కట్టుపల్లి గ్రామానికి మృతుడు రాధాకృష్ణ తండ్రి పూజారిగా వచ్చినట్లు చెబుతున్నారు.

సన్నిధి వార్షికోత్సవం-పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: సుప్రసిద్ధ సాహితీవేత్త అల్లు భాస్కర రెడ్డి జయంతి వేడుకలు సన్నిధి సంస్థ వార్షికోత్సవం నెల్లూరు లోని జిపిఆర్ కల్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. సభాధ్యక్షత వహించిన అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ ధర్మం అనేది ఒక పద్ధతి, కొన్ని సూత్రాలు, నియమాలు - అన్నిటి లక్ష్యం విశ్వ వ్యవస్థకు మానవులచే అతి తక్కువ హాని జరుగు నట్టు చూడడమే అన్నారు. అన్ని ధర్మాలు విశ్వవ్యాప్తంగా అమలులో ఉంటాయనిగాని, అవే శాశ్వత ధర్మాలనీ చెప్పలేము. - రక్షించేది, అండగా నిలిచేది , పోషించేది , భరించేది ఏదో అదేధర్మం.. అలాంటి ధర్మం మానవీయ విలువలు నైతికత తన ప్రసంగాల ద్వారా యువతకు మార్గదర్శకం చేస్తున్న సన్నిధి సంస్థ వ్యవస్థాపకులు అల్లు భాస్కర రెడ్డి ప్రయోజనకరమైన జీవనకళ ఆచరించి చూపిస్తున్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ రచయిత డాక్టర్ కాళిదాసు పురుషో త్తం, అల్లుభాస్కర రెడ్డి రచించిన శ్రీ స్వామి సమర్థ సచ్చరిత్ర పుస్తకం ఆవిష్కరించి తొలిప్రతి కోడూరు ప్రభాకర రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళిదాసు పురుషోత్తం విలువలతో కూడిన రచనలు చేస్తున్న అల్లు భాస్కర రెడ్డిని అభినందిస్తూ వారు మరెన్నో రచనలు చేయాలని సూచించారు. అతిథులు రచయితలు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ , డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య , లక్కాకుల రాజారావు ప్రసంగించారు. వార్షికోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చాటుతున్న వారిని అల్లు భాస్కర రెడ్డి దంపతులు ఆత్మీయంగా సత్కరించారు. చిత్రకళా రంగంలో రవిబాబు , శాస్త్ర వైజ్ఞానిక రంగంలో కొల్లు వెంకట రమణయ్య, మానవత సామాజిక సేవా రంగంలో రామరాజు తదితరులను సత్కరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సన్నిధి సభ్యులు విరివిగా పాల్గొని భాస్కర రెడ్డిని సన్మానించారు.

వార్డు సభ్యుల ఎన్నికకు నామినేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మడమనూరు బండేపల్లి చెర్లోపల్లి పంచాయ తీలోని నాలుగు వార్డుల్లో మృతి చెందిన అభ్యర్థుల స్థానంలో ఎన్నిక నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ఈ ప్రయత్నం లో ఎన్నికల అధికారి రాధాకృష్ణ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ నరేష్ బాబు, పై నాలుగు వార్డుల నెంబర్ల నుండి నామినేషన్ల నోటిఫికేషన్ ప్రకటించారు. ఇందులో భాగంగా మనుబోలు నాలుగో వార్డు బండేపల్లి వార్డులకు సంబంధించి నామి నేషన్ల ప్రక్రియ నిర్వహించారు. మనుబోలు నాలుగో వార్డులో మహిళా అభ్యర్థి అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. గురువారం వైసీపీ అభ్యర్థి ఎస్‌సి ఆదిలక్ష్మమ్మ, టీడీపీ నుండి చింతల శేషమ్మ నామినేషన్ వేశారు. బండేపల్లి మూడో వార్డు అభ్యర్థిగా ఆవుల రవణమ్మ , మేకల ప్రవళిక, నామినేషన్ వేశారు. ఇటు అధికార పార్టీ నాయకులు అటు టిడిపి నాయకులతో పంచాయతీ కార్యాలయంలో వార్డు నామినేషన్ల ప్రక్రియ కోలాహలంగా కనిపించింది.

శ్రీ తిరుపతమ్మ ఆలయంలో చోరీ

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ ఆలయంలో బుధవారం రాత్రి సమయంలో చోరీ జరిగింది. రాత్రి 7 గంటలకు గుడి పూజారి పసుపులేటి శ్రీనివాసులు గుడికి తలుపులు వేసుకుని ఇంటికి వెళ్లినట్లు, గురువారం ఉదయం 6 గంటలకు గుడికి వెళ్లి చూడగా గుడికి ఉన్న గ్రిల్స్ తలుపులును పగలగొట్టి గుడి హుండీలోని సుమారు పదివేల రూపాయలు డబ్బులను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకుని పోయినట్లు గుర్తించారు. పూజారికి పక్షవాతం కావడంతో పూజారి కుమారుడు పసుపులేటి మనోజ్ కుమార్ కావలి రూరల్ పోలీసులకు పిర్యాదు చేశాడు. ఎస్సై శెట్టిపల్లి సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

14 నుంచి జీ తెలుగు సరికొత్త సీరియల్ 'నిండు నూరేళ్ల సావాసం'

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడం లో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తి కర కథనాలతో సాగే సీరియల్స్ తో ఆకట్టు కుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్ని అందిస్తూ అలరిస్తోంది. వినోదాన్ని రెట్టింపు చేసేందుకు మరో ఆసక్తికరమైన కథతో సాగే సీరియల్తో మీ ముందుకు రానుంది. ఓ సైనికుడి జీవితంలో ఊహించని మలుపులతో సాగే కథ నిండు నూరేళ్ల సావాసం సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు మీ జీ తెలుగులో! ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ (రిచర్డ్ జోస్), అతని నలుగురు పిల్లల చుట్టూ సాగే కథ 'నిండు నూరెళ్ల సావాసం'. అతని భార్య అరుంధతి (పల్లవి గౌడ) మరణం తరువాత మేజర్ అమర్ ఒంటరి వాడైపోతాడు. పిల్లలతో సహా కొడైకెనాల్ నుండి సికింద్రాబాదుకు చేరిన అమర్, స్నేహితురాలు మనోహరి (మహేశ్వరి) సాయంతో పిల్లల్ని చూసుకుంటాడు. కానీ అరుంధతి మాత్రం తన పిల్లల్ని చూసుకోవడానికి సరైన వ్యక్తి మనోహరి కాదని నమ్ముతుంది. అందుకే ఆత్మగా ఆ ఇంట్లోనే ఉంటూ పిల్లల్ని కనిపెట్టుకుంటుంది.అమర్ జీవితంలోకి ఊహించని విధంగా వచ్చి చేరుతుంది. ఆర్‌జె భాగమతి (నిసర్గ గౌడ). తన పిల్లలను చూసు కోవడానికి భాగమతే సరైన వ్యక్తి అని అరుధంతి ఎందుకు నమ్ము తుంది? భాగమతి పిల్లలకి ఎలా దగ్గరవుతుంది? భర్త పిల్లలకు కనిపిం చని అరుంధతి ఆత్మ భాగమతికి మాత్రమే ఎందుకు కనిపిస్తుందో తెలి యాలంటే నిండు నూరేళ్ల సావాసం సీరియల్ని ప్రతిరోజు తప్పకుండా చూడా ల్సిందే. అద్భు తమైన తారాగణం, ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కుతున్న 'నిండు నూరెళ్ల సావాసం' తప్పకుండా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. జీ తెలుగు సూపర్‌హిట్ సీరియల్ పసుపు కుంకుమ' తో ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటి పల్లవి గౌడ. చిన్న గ్యాప్ తరువాత ఈ సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించబోతున్న పల్లవి ఆగస్టు 14%ప్త% నిండు నూరేళ్ల సావాసం ప్రారంభంతో రాధమ్మ కూతురు కొత్త ప్రసార సమయం సోమ- శని సా 6 గంటలకు చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి ప్రసారం 6.30 గంటలకు సోమ-శనివారం. ఆకట్టుకునే కథతో రానున్న సరికొత్త సీరియల్ నిండు నూరేళ్ల సావాసం, ఆగస్ట్ 14 నుంచి ప్రారంభం, సోమవారం-శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు, మీ అభిమాన ఛానల్ జీ తెలుగులో..!

ఇంటింటి ఓటరు సర్వే వందశాతం పూర్తి చేయాలి: తహశీల్దారు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని బిఎల్ఓ లు ఇంటింటి ఓటర్ సర్వే కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని తహశీల్దా రు సుందరమ్మ తెలి పారు. గురువా రం మండలంలోని వలేటి వారి పాలెం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం లోని సమావేశం హాలులో మండలంలోని బిఎల్‌ఓల కి ఓటర్ లిస్ట్ , ఇంటింటి సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దా ర్ సుందరమ్మ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎల్‌ఓ లు వందశాతం సర్వే పూర్తి చేయాలన్నారు. ఒక ఇంటిలో పదిమంది కన్నా ఎక్కువగా ఉన్న ఓటర్లను గుర్తించి సర్వే చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీ ల్దారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఏఎస్‌ఓ, సూపరు వైజర్లు, బీఎల్‌ఓ లు పాల్గొన్నారు.

త్వరితగతిన జగనన్న ఇల్లు పూర్తి చేయించాలి: మెప్మా పీడీ

విశాలాంధ్ర - కావలి: లబ్ధిదారుల చేత ప్రతి ఆర్.పి రూ. 35000 కట్టించి త్వరితగతిన జగనన్న ఇల్లు పూర్తి అయ్యేవిధంగా చూడాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డి. రవీంద్ర తెలిపారు. గురువారం మునిసి పల్ కమిషనరు ఈ.కిరణ్, ఎపి టిడ్కో డి. సి.ఓ, మెప్మా సిబ్బంది తో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఎపి టిడ్కో గురించి అన్ని బ్యాంకు మేనేజర్ లతో మాట్లాడామని, ప్రతి బ్యాంకు పాయింట్ పర్సన్ తో సమీక్షించామన్నారు. కమ్యూనిటీ ఆర్గనైజర్ లతో సమీక్షిస్తామని, ప్రగతి లేకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పిఎం స్వనిధి పథకం అర్హులైన ప్రతి చిరు వ్యాపా రులకు అందాలని తెలిపారు. ఈ సిఎంఎం జే.భారతి, సిఓ కొండయ్య, అరుణకుమారి, ఝాన్సీలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి సతీమణి కర్మక్రియల్లో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: నెల్లూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయకుమారి ఉత్తర క్రియలు గురువారం నిర్వహించారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఈ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తి కొండ కిషోర్, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షు లు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మంచాల ప్రసాద్, గొట్టి పాటి రాము, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.

12న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఈనెల 12వ తేదీ శనివారం సాయంత్రం 6.30 గంట లకు బాలాజీ నగర్ మెయిన్ రోడ్ ఉగాది సెంటర్ సమీపంలోని పాత రైస్ మిల్ స్థలంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటే శ్వర స్వామి కల్యాణం నిర్వహి స్తున్నామని సింహపురి ధార్మికసంస్థ అధ్యక్షు డు, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ బాలాజీ నగర్లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో తెలిపా రు. ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి వారికి ప్రీతి పాత్రమైన శనివారం, ఏకాదశి, అందునా ఈశ్వరుడి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం ఆరోజు కలిసి రావడం విశేషం.. వేదిక మీద 9 అడుగుల వేంకటేశ్వర స్వామి వారి ప్రతిమను ఏర్పటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కళ్యాణా చార్యులుగా డాక్టర్ పిపిపి ప్రసాదా చార్యులు, డాక్టర్ ఉదయగిరి వెంకట సేషాచార్యులు కల్యాణా న్ని నిర్వహిస్తారని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్వా మి వారికి కల్యాణ వస్త్రా లను, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ముత్యాల తలంబ్రాలు సమ ర్పిస్తారని తెలిపారు. జె బలార్క అన్నమా చార్య కీర్తనలతో స్వామి వారికి స్వరార్చన చేస్తారని తెలిపారు. చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లఝాష్టు ప్రసాదాన్ని వితరణ చేస్తామని తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించి ప్రసాదాన్ని, కల్యాణ అక్షింతలను స్వీకరించి స్వామి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బాలసుబ్రహ్మణ్యం, గోపాలకృష్ణ మూర్తి, శేషయ్య నాయుడు, జి వి రెడ్డి, వేమిరెడ్డి శ్రీహరి రెడ్డి, ఎల్లమందారెడ్డి, కె వి యెస్ చంద్రశేఖర్, సుభాన్ బాషా, అచ్యుత్, వేణు, మౌళి, అరుణ్, పాల్గొన్నారు.

దళితవాడలపై, పేదలు నివాస ప్రాంతాలపై నిర్లక్ష్య వైఖరి తగదు

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: కుసుమ హరిజనవాడ, రాజీవ్ గాంధీ కాలనీ, రాంనగర్ దళితులు నివసించే ప్రాంతాలలో తాగునీరు కలుషితం కావడం వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు బలహీన వర్గాలకు చెందిన పేదలు నివసించే ప్రాంతాలలో ఇళ్లకు రిజిస్ట్రేషన్ పట్టాలు లేకపోవడం వల్ల వారి వారసులకు ఆస్తిని బదలాయించే సందర్భంలో, ఆర్థిక అవసరాలకు బ్యాంకుల ద్వారా రుణం తెచ్చుకునే అవకాశం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న సిపిఎం - ప్రజా పోరు యాత్ర 5వ రోజు 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ మూడు జిల్లాల సెంటర్ నుండి ప్రారంభమై ఎన్టీఆర్ నగర్, చెరుకు తోట, పల్లిపాలెం, రాయపు పాలం, సరస్వతి నగర్ మీదుగా 13,14 డివిజన్ల పరిధిలోని వేపదొరువు, గౌడ హాస్టల్ సెంటర్, ఏసీ నగర్ మీదుగా బాలాజీ నగర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ నగర కమిటీ సభ్యులు బీపీనరసింహ, కత్తిపద్మ, పివేణు, మూలం ప్రసాద్ పాల్గొన్నారు.

ఆల్బెండజోల్‌తో నులిపురుగుల నివారణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జాతీయ నులిపు రుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువా రం బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్‌లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివార ణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు నులి పురుగులు మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రదీప్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆరు సంవత్సరాలనుంచి 14 సంవత్సరంలో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ ఇవ్వాలని తెలిపారు. ఈ నులిపురుగులు రావడానికి ప్రధాన కారణం పిల్లలు మట్టిలో ఆడుకుంటున్నప్పుడు వారి గోళ్లు ద్వారా, కలుషిత ఆహారం ద్వారా, చెప్పులు లేకుండా నడవడం ద్వారా, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం ద్వారేనని, బహిరంగ మలవిసర్జన చేసే ప్రాంతాల్లో ఆడే పిల్లలకు ఏలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు అన్నవాహిక ద్వారా పేగుల్లోకిచేరి వృద్ధి చెందు తాయని, ఆల్బెండజోల్ మాత్రలు ద్వారా నులి పురుగులు నివారించవచ్చన్నారు. విశ్రాంత ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ భోజనం ముందు, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రంగా కడుకో వాలని, వారానికి ఒకరోజు తప్పకుండా గోళు కత్తిరించు కోవాలని, తాజా పండ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగి తినాలని చెప్పారు. ప్రధానంగా ఈవ్యాధి లక్షణాలు తీవ్ర జ్వరం, ఆకలి లేకపోవడం, నీళ్ల విరోచనాలు, బరువు తగ్గడం, రక్తహీనత, పొట్ట ఉబ్బరం తదితర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ ని సంప్రదించి నులిపురుగులు నివారణ మాత్రలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యూ. ఏ జిల్లా కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, శేషు స్కూల్ కరస్పాండెంట్ ఆదిశేషు, హెర్బోజెనిక్స్ రూబీ డైరెక్టర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.